క్లుప్తంగా

సామాజిక అసమానతలు పెంచుతున్న పాలకులు



కల్వకుర్తి రూరల్: కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశంలో సామాజిక అసమానతలు పెంచి పోషిస్తూ.. అణగారిన వర్గాలపై అరాచకంగా దాడులు చేస్తుందని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, కార్యదర్శి సైకిలాబ్ బాబులు ఆరోపించారు. సోమవారం పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడారు. దేశంలో 169 మంది శతకోటీశ్వరుల ఆస్తులు వేగంగా పెరిగి పోతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను తిప్పికొడుదామని జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరశురాములు జెండాను ఎగురవేశారు. కుర్మయ్య, రాధాకృష్ణ, జ్యోతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పెట్రోల్ అందించాలి

వెల్దండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని యువత, మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కొట్రగేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ విజితారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం , భూపతిరెడ్డి, మనోహర, శ్వేత ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



చారకొండ: గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్ కింద మంజూరైన మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లిలో సోమవారం రైతువేదికలో స్వచ్ఛభారత్ మిషన్‌పై సమావేశం నిర్వహించారు. మరుగుదొడ్లు నిర్మించుకొని మిగిలిపోయిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల మహిళా సమాఖ్యా ఆధ్వర్యంలో మహిళలతో ప్రతిజ్ఞ చేశారు. ఎంపీఓ వెంకటేష్, ఏపీఎం బాలచందర్, మహేష్ పాల్గొన్నారు.

మత్స్యశాఖ డైరెక్టర్‌కు సన్మానం

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన వెంకటయ్య ముదిరాజ్‌కు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఎన్నిక కావడంతో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం మత్స్యశాఖకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ముదిరాజ్ సంఘం నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మల్లేష్, శేఖర్, వెంకటయ్య, శంకర్ పాల్గొన్నారు.

యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

లింగాల: మండల పరిధిలోని దారారంలో సోమవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మారేడి యాదయ్య, ఉపాధ్యక్షులుగా సురేందర్, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, కోశాధికారిగా రవితో పాటు మరో 25 మందిని కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్నారు. అరుణ్‌కుమార్, శ్రీనునాయక్, కుమార్, శ్రీనివాస్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

‘హామీలను మరిచిన సీఎం’

కల్వకుర్తి రూరల్: సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచిపోయారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సోమవారం కల్వకుర్తిలో విలేకరులతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 4 నియోజకవర్గాల ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కొత్త బిల్డింగులను ప్రారంభించేందుకు జిల్లాకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆంజనేయులు, చందు, రమేష్, రాజు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి

కందనూలు: మద్యం తాగి పాఠశాలకు వస్తున్న తిమ్మాజిపేట మండలం చేగుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌ను వెంటనే సర్వీస్ నుంచి రిమూవ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నల్లవెల్లి భరత్ తదితరులు సోమవారం డీఈఓ గోవింద రాజులుకు వినతి అందజేశారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కొల్లాపూర్ పీజీ కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

కల్వకుర్తి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి న్యాయమూర్తులు శ్రీదేవీ, కావ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, భాస్కర్ రెడ్డి, నాగరాజు గౌడ్, శంకరయ్య పాల్గొన్నారు.

మన్ననూర్: ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని గ్రామ కార్యదర్శి భీముడు గ్రామస్తులు, పర్యాటకులకు సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లమల అటవీ సమీపంలోని మన్ననూర్‌కు చెందిన దుర్వాసుల చెరువు పరిసరాలను పరిశుభ్రం చేశారు. పర్యావరణాన్ని ఉద్దేశించి ఫౌండేషన్ పెసిలేటర్ అంతయ్య మాట్లాడారు. వ్యవసాయ పరంగా గ్రామ రైతులు అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో రెండు నెలల కిందట ఫౌండేషన్ సమక్షంలో కేటాయించిన రూ.60 లక్షల నిధులతో చెరువులో పూడిక తీయడంతో పాటూ నీటి నిల్వల సామర్థ్యం పెంచేందుకు గానూ పనులు చేపట్టామన్నారు. ఈ మధ్య చెరువు సమీపంలోని రెస్టారెంట్ హోటళ్ల వారు ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు తదితర వ్యర్థాలను చెరువు లోపలి భాగంలో పడవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు గ్రామస్తులతో ప్లకార్డులు ప్రదర్శించి పర్యావరణ ర్యాలీ నిర్వహించారు. లోక్యానాయక్, కృష్ణ, సురేష్, కృష్ణగోపాల్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నో: పర్యావరణ పరిరక్షణ

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

కల్వకుర్తి రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్‌లో మొక్కలు నాటారు. శివకుమార్, దుర్గా ప్రసాద్, నర్సింహ, హర్షిత్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..

కొల్లాపూర్: ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్ఎస్ మిథున్‌తేజ, జ్యోత్స్న మొక్కలు నాటారు. ప్రభుత్వ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్‌తో పాటు, అధ్యాపకులు మొక్కలు నాటారు.



లింగాలలో విత్తన బంతులను వెదజల్లుతున్న జడ్జి రాజేష్‌బాబు, అటవీ శాఖ అధికారులు



దుర్వాసుల చెరువు లోపలి భాగంలో వ్యర్థాలను తొలగిస్తున్న గ్రామస్తులు



కల్వకుర్తిలో మొక్కలు నాటిన నాయకులు

విద్యుత్ సంస్కరణలు చేపట్టిన కేసీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు చేపట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొల్లాపూర్‌లోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైతులకు 24 గంటల కరెంట్ అందించడంతో పాటు, కోతలు లేని కరెంట్ అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా ఉందన్నారు. కిషన్‌నాయక్, విజయరామారావు, ఎంపీపీ సోమేశ్వరమ్మ, మహేష్, తదితరులున్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్..

కొల్లాపూర్: పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కోడేరు మండలం రేకులపల్లి తండాకు చెందిన రాత్లావత్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో ఆయన పేరిట రూ.2 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఆ చెక్కును మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సోమవారం అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ..

కొల్లాపూర్ పట్టణానికి చెందిన గోపాల్‌రావు అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు.

బీఎస్‌పీ నాయకుల అరెస్టు

కొల్లాపూర్: గ్రూప్–1 పరీక్షల రద్దును నిరసిస్తూ బీఎస్‌పీ నాయకులు టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టడంతో ఆ పార్టీ నాయకులను కొల్లాపూర్‌లో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు విష్ణుతేజ, ఇన్‌చార్జ్ వెంకటేష్‌నాయుడు తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

ఎల్లికల్ అభివృద్ధికి అండగా ఉంటా..

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్ గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్లికల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు.

భాషా, యాస, సంస్కృతిని కాపాడుకోవాలి

కల్వకుర్తి: తెలంగాణ భాషా, యాస, సంస్కృతిని కాపాడుకుందామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ భాషా అణిచివేతకు గురైందన్నారు. శ్రీను, సదానందంగౌడ్, మల్లేష్, పరశురాం , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థిని

కల్వకుర్తిలో రక్తదాన శిబిరం

కల్వకుర్తి రూరల్: బీజేపీ రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ మాజీ సభ్యులు ఆచారి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కల్వకుర్తిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 73 మంది రక్తదానం చేశారు. ఎంపీటీసీ నర్సిరెడ్డి, దుర్గాప్రసాద్, నర్సింహ, అభిలాష్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

కోడేరు: మండలంలోని ఎత్తం, నర్సాయిపల్లి గ్రామాల మలుపు వద్ద సోమవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాన్‌గల్ మండలం జమ్మాపూర్‌కు చెందిన వెంకటయ్య, మహేష్ ద్విచక్ర వాహనంపై కోడేరు మండలం ఎత్తంకు వస్తున్నారు. ఇదే సమయంలో ఎత్తంకు చెందిన ఆర్మీ ఉద్యోగి వెనుక నుంచి ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. ఇందులో జమ్మాపూర్‌కు చెందిన వెంకటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మహేష్‌కు చెయ్యి విరిగింది. ఆర్మీ ఉద్యోగి మద్దిలేటికి కాలుకు స్వల్ప గాయమైంది. ముగ్గురిని 108 వాహనంలో కొల్లాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కోడేరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆరా తీశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఉప్పునుంతలలో ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్న ఉపాధ్యాయులు



బద్రిగానితండాలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఊర్కొండ: విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరాలను ఎంఈఓ బాసునాయక్ కోరారు. మండలంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. శ్రవణ్ కుమార్, లక్ష్మణ్, పత్య నాయక్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మన ఊరి ప్రభుత్వ బడిలోనే ఆంగ్ల బోధనతో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదువు చెబుతున్నాం .. మీ పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడిలోనే చదివించండంటూ బడిబాటలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఇళ్ల వద్దకు ఉపాధ్యాయులు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రస్తుతం ఊరిలో ప్రభుత్వ పాఠశాల పనితీరు, సౌకర్యాలు తదితర అంశాలను వివరించారు.

గ్రామాల బాటపట్టిన ఉపాధ్యాయులు..

లింగాల: పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మెరుగుపర్చడానికి జయశంకర్ బడిబాట మండలంలో సోమవారం 3వ రోజు కొనసాగింది. మండలంలోని లింగాల, అంబట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని దారారం, క్యాంపురాయవరం, రాయవరం, కొత్తచెర్వుతండా, శాయిన్‌పేట గ్రామాల్లో ఉపాధ్యాయులు పర్యటించి ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలి..

చారకొండ: బడిఈడు పిల్లలు పనిలో కాకుండా బడిలో చేర్చాలని చంద్రాయన్‌పల్లి, తుర్కలపల్లి ప్రధానోపాధ్యాయులు అన్నారు. వెంకటరమణ, మహిపాల్ నాయక్ అన్నారు. ఈ నెల 13 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో మండలంలోని చంద్రాయన్‌పల్లి, తుర్కలపల్లి, సిర్సనగండ్ల గ్రామాల్లో సోమవారం పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

వెల్దండ: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, పిల్లల భవిష్యత్ కోరి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బద్రిగానితండా, అజిలాపూర్, నర్రెగాని తండాతో పాటు ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింట తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్య, సంక్షేమం తదితర అంశాలను వివరించారు.

సర్కార్ బడిలోనే సంక్షేమ ఫలాలు..

తాడూరు: ప్రభుత్వ పాఠశాలలోనే సంక్షేమ పథకాలు అందుతాయని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అల్లాపూర్‌లో బడిఈడు పిల్లలను గుర్తించిన ఉపాధ్యాయులు



శాయిన్‌పేటలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

హెచ్‌ఎం మృతికి సంతాపం

తాడూరు: మండలంలోని మేడిపూర్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన బిక్షారావు ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతునికి సంతాప సూచికంగా సిర్సవాడ కాంప్లెక్స్ హెచ్‌ఎం తిరుపతయ్య ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో రెండు నిమిషాలు మౌనం పాటించి సానుభూతి వ్యక్తం చేశారు.

అపూర్వ సమ్మేళనం



కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యాలయం ఉన్నత పాఠశాలలో 1999– 2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పుట్టపాగా సతీష్, వినోద్, సాయి కృష్ణ, శివప్రసాద్, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

తాడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ‘మన ఊరు- మన బడి’ పథకంలో కొనసాగుతున్న పనులు వేగవంతం చేయాలని పాఠశాల హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు వెంకటయ్య, ప్రవీణ్‌రెడ్డి సర్పంచ్ యాదమ్మ వద్దకు వెళ్లి కోరారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

తాడూరు: యాదిరెడ్డిపల్లిలో గ్రామదేవతల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు సోమవారం నూతనంగా ప్రతిష్ఠాపనకు తీసుకొచ్చిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోస్టాఫీసులో ఆధార్ కేంద్రం

కల్వకుర్తి : పట్టణంలోని పోస్టాఫీసులో నూతనంగా ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించామని కల్వకుర్తి పోస్టుమాస్టర్ శివాజీరాజ్ తెలిపారు. సోమవారం కార్యాలయంలో కేంద్రాన్ని ప్రారంభించారు. ఆధార్‌లో అడ్రస్ మార్పు, పుట్టిన తేదీ, సెల్‌ఫోన్ నంబర్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, మరే ఇతర మార్పులైనా చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా నూతనంగా ఆధార్‌కార్డు లేని వారికి నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. పట్టణంలోని ప్రజలతో పాటుగా ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా పట్టణ అభివృద్ధి

అచ్చంపేట రూరల్: అందరి సహకారంతో ప్రణాళికాబద్ధంగా అచ్చంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పలు ఎజెండా అంశాలను సిబ్బంది చదివి వినిపించారు. అనంతరం కౌన్సిలర్లు వార్డులోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. పాతబజార్‌లో చాలా ఏళ్లుగా పబ్లిక్ టాయిలెట్లు లేక మహిళలు, బాటసారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ ఖాళీ ప్రదేశంలో విద్యుత్ శాఖకు సంబంధించిన బిల్లు కౌంటర్ డబ్బాను వెంటనే తీసివేయాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. సమావేశం అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది డబ్బా ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు విషయం చెప్పారు. వెంటనే డబ్బాను తొలగిస్తే అక్కడ పబ్లిక్ టాయిలెట్లు నిర్మిస్తామని చెప్పారు.



విద్యుత్ బిల్లు డబ్బాను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

రోడ్డుపై వ్యాపారం చేయొద్దు..

కూరగాయల మార్కెట్ రోడ్డు ఇరుకుగా ఉందని, రోడ్డుపై వ్యాపారం చేయడంతో కొనుగోలుదారులు, అటుగా వెళ్లే వారికి అంతరాయం కలుగుతోందని మున్సిపల్ చైర్మన్ హెచ్చరించారు. రెండు రోజుల్లో వెనక్కి తగ్గకుంటే చర్యలు తీసుకుంటామని, సరి చేసేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ శైలజారెడ్డి, కమిషనర్ బలరాంనాయక్, సునితారెడ్డి పాల్గొన్నారు.

‘ప్రతిపక్షాల బెదిరింపులకు బెదిరేది లేదు’

మన్ననూర్: అంబేడ్కర్ లక్ష్యం, సీఎం కేసీఆర్ కంటున్న కళలను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతిపక్షాల బెదిరింపులు, నీతిమాలిన కుట్రలకు బెదిరే ప్రసక్తే లేదని, సీఎం కేసీఆర్ ముందుచూపు పరిపాలనలో మరింత ముందుకు పోతామని అన్నారు. సోమవారం మన్ననూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్లేష్ టీ పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. పార్టీలో పదవులు హోదాలు పెంచుకోవడానికి పాదయాత్రలు చేసి ప్రజలను ఆందోళనకు గురిచేయడమేమిటని అన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసం అభివృద్ధి పథకాలకు అడ్డుపడుతూ.. దాడులు చేస్తే ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు.

సీఎం సభకు తరలిరావాలి..

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సీఎం కేసీఆర్ సభకు అమ్రాబాద్ మండలం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా పిలునిచ్చారు.

నాణ్యమైన ఉచిత విద్యుత్

అచ్చంపేట రూరల్: నిరంతర విద్యుత్ సరఫరాతో దేశం ధాన్యాగారంగా తెలంగాణ ఏర్పడిందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. గృహ, వాణిజ్య పరిశ్రమలతో సహా అన్ని రంగాలకు నిరంతర 24 గంటల విద్యుత్ సరఫరాను దేశంలో ఏ ప్రభుత్వం చేయడం లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. సోమవారం అచ్చంపేటలోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవ సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బాలరాజు హాజరై మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి రూ.97,321 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. దీంతో నిత్య కోతల నుంచి నిరంతర వెలుగుల ప్రస్థానం వరకు వచ్చామన్నారు. డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఆర్డీఓ పాండునాయక్, మనోహర్, విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్‌శెట్టి, ఏడీఈ కామేశ్వర్‌రావు, ఏఈలు ఆంజనేయులు, అమర్‌సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

తెలకపల్లి: బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 6న మంగళవారం నాగర్‌కర్నూల్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాలతో పాటు బీఆర్ఎస్ నూతన భవనాలను ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి సీఎం కేసీఆర్ వచ్చి ప్రారంభిస్తారని, ప్రతిఒక్కరూ కార్యక్రమానికి రావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంతో పాటు రాకొండ, గౌరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.



బొట్టు పెట్టి బహిరంగ సభకు రావాలని ఆహ్వానిస్తున్న ఎంపీటీసీలు విజయలక్ష్మి, లక్ష్మమ్మ

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మహిళా రెడ్డి సేవా సమితి సభ్యురాళ్లు

అచ్చంపేట రూరల్: ఆపదలోని వారిని ఆదుకోవడం గొప్ప విషయమని అచ్చంపేట మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ సునీతారెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో తిమ్మాజిపేట మండలం ఏదిరెపల్లికి చెందిన గంగుల ఇందిరమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న అచ్చంపేట మహిళా రెడ్డి సేవా సమితి సభ్యురాళ్లు రూ.28,820లు జమ చేశారు. సోమవారం అచ్చంపేట రెడ్డి భవన్‌లో మహిళకు ఆర్థికసాయం చేశారు. మహిళా రెడ్డి సేవా సమితి సభ్యురాళ్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మర్రికల్‌కి చెందిన కాకం కొండయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మృతుని భార్య లక్ష్మీదేవికి అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికుడికి..

కోడేరు: నాగులపల్లికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు రాముడు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి సర్పంచ్ వెంకటస్వామి రూ.5 వేలు, కార్యదర్శి ఎర్రయ్య రూ.2 వేలు అందజేశారు.


కార్యవర్గం ఎన్నిక

లింగాల: మండల పరిధిలోని దారారంలో సోమవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మారేడి యాదయ్య, ఉపాధ్యక్షులుగా సురేందర్, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, కోశాధికారిగా రవితో పాటు మరో 25 మందిని కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్నారు. అరుణ్‌కుమార్, కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

కల్వకుర్తిరూరల్: ఉపాధి హామీ పనులపై సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2021–22 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. రాష్ట్ర రీసోర్స్ పర్సన్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీడీ చంద్రశేఖర్‌ల సమక్షంలో గ్రామాల వారీగా సామాజిక తనిఖీ కార్యక్రమం చేపట్టారు.

ఆశవర్కర్ల పరీక్షలు రద్దు చేయాలి



వినతి అందజేస్తున్న ఆశవర్కర్‌లు

తాడూరు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆశవర్కర్లకు పరీక్షలు రద్దు చేసి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యాదర్శి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆరోగ్య కేంద్రం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ వెంకటమ్మకు వినతి అందజేశారు. ఆశవర్కర్లు నాగమణి, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, ఊర్మిల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉండాలి..

కోడేరు: ఆశ కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్ దశరథం సూచించారు. సోమవారం మండల కేంద్రం కోడేరు ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగమ్మ, మల్లేష్, నారాయణ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆశ వర్కర్లు సీఐటీయూ జిల్లా నాయకులు ఈశ్వర్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో జూనియర్ డా. ప్రియ, సూపర్‌వైజర్ వెంకటమ్మలకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.